PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Bhainsa Branch, Dist. Nirmal** agreed to accord Loan to **Mahmad Abdul Karim S/o. Mahmad Abdul Hamid,** Age 38 Yrs, Occ:Business, R/o.H.No.1-82/1, Tanoor Village Tanoor (M), Nirmal (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the open place of Dismantled House No.1-73/1 (Assessment No. 1554) admeasuring 910.00 Sq.fts equal to 101.11 Sq.Yds equal to 84.53 Sq.Mts situated at Tanoor Village Tanoor Mandal, Nirmal District within the limits of Gram Panchayat Tanoor, under the jurisdication of Regn.Sub Dist Bhainsa, Regn.Dist. Adilabad. **Bounded as below: East:** House of Abdul Wahed, **West:** House of Dhanraj Maruthi, **North:** Road, **South:** House of D.Bhojanna

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Branch: Bhainsa** had agreed to accord Loan to **Donthula Mahesh S/o. Hanmandlu,** Age 34 Yrs, Occ: Business, R/o.H.No.5-89, Jaintab galli Kubeer (V&M), Nirmal (Dist), mortgage of the schedule referred property. of Donthula Mahesh S/o. Hanmandlu. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open place of Dismantle House H.No.2-136 **admeasuring (29.6x35) = 1036 Sq.fts equal to 115.11 Sq.Yds and equal to 96.24 Sq.Mtrs** situated in Kubeer Village, Kubeer Mandal, Nirmal District within the limits of Gram Panchayat Kubeer, under the Jurisdiction of Registration Sub Dist. Bhainsa, Registration District Adilabad **Boundary as: East:** Agriculture land of D.Hanmandlu, **West:** Road, **North:** 3'wide Sairi, **South:** Mini water tank and agriculture land of D. Hanmandlu

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

All the general public hereby informed that **Sri. Mukeera Ravi S/o. Rajanna,** Occ: Business R/o. H.No.4-20, Perkpalle Bellal Mandal: Kaddam, Dist. Nirmal intended to deposit his title deeds of the over the property of the house No.2-75 (old) 2-144/1 (new), admeasuring 12'x70'=840 Sq.feet = 93.33 Sq.Yards = 78.03 Sq. meters, in which RCC ground floor plinth area 540 Sq.feet situated at Kannapur Village, Mandal: Kaddam, Dist. Nirmal, Telangana State which is bounded by East:House of Mukkera Gangadhar, West: Remaining house of Mukkera Revathi (Donee) North: Nirmal to Manchirial Road, South: Open place of others At present **Sri. Mukkera Ravi** S/o. Rajanna is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Khanapur, for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can frunish their objections if any for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. if any objections pertains to the said property raised after the said stipulated time shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, Nirmal, Cell: 9959298938

యాంటీబయాటిక్స్‌పై అవగాహన ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న రిమ్స్ డైరెక్టర్ జైసింగ్, వైద్యులు, వైద్య విద్యార్థులు

ఎదులాపురం, నవంబర్ 23 : ప్రజలు అతీగా యాంటీబయాటిక్స్ మందులు వాడవద్దని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్ సూచించారు. రిమ్స్ ఆధ్వర్యంలో మెడికో, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బందితో యాంటీ మాక్రో బయల్ సేసిస్టెన్స్ అవగాహన ర్యాలీ శనివారం ఇందిరాప్రియదర్శిని స్టేడియం వరకు తీశారు. అక్కడి నుంచి తిరిగి రిమ్స్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ వైద్యుల సూచన మేరకు మందులను తీసుకోవాలన్నారు. యాంటీబయాటిక్స్ మందులు అతిగా వాడితే కలిగే దుష్పరిణామాలను వివరించారు. వైద్యుల సూచనలు లేకుండా వాటిని వినియోగించొద్దని సూచించారు. ర్యాలీలో వైద్యులు, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

యాంటీబయాటిక్స్ అతిగా వాడొద్దు..

తాంసి, నవంబర్ 23: యాంటీబయాటిక్స్ అతిగా వాడొద్దని, మితిమిరితే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని వైద్యులు సూచించారు. పొన్నారి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్య నిపుణుల సూచన మేరకు మాత్రలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పద్మావతి, మైక్రోబయోలజీ విభాగం సిబ్బంది జేస్సికా, గ్రేస్, దివ్య, హనుమలాల్, ప్రధానోపాధ్యాయుడు రాజశంకర్, సూపర్‌వైజర్ తులసీరాం, హెల్త్ అసిస్టెంట్ నగేశ్, ట్రైనింగ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర యూనిట్ సందడి



ఖానాపూర్: సినిమా హీరో రాకింగ్ రాకేశ్‌ను సన్మానిస్తున్న ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్

ఖానాపూర్, నవంబర్ 23 : గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ అధ్వర్యంలో రాకింగ్ రాకేశ్ నిర్మించిన కేసీఆర్(కేశవ చంద్ర రమావత్) చిత్ర యూనిట్ సభ్యులు శనివారం ఖానాపూర్‌లో సందడి చేశారు. ఈ సందర్భంగా సినిమా హీరో రాకింగ్ రాకేశ్, అనన్య–కృష్ణన్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు. అక్కడి నుంచి జగన్నాథ్ చౌరస్తాకు వెళ్లి జాన్సన్ నాయక్‌తో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు 60 ఏండ్ల కాలంలో ఎదుర్కొన్న కష్టాలను చూపించిన ఈ చిత్రం కేసీఆర్‌కు అంకితమని, తెలంగాణ ప్రజలు ఈ సినిమాను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూర్ణచందర్, నాయకులు రాజగంగన్న, గౌరికర్ రాజు, ఖలీల్, వాల్‌సింగ్, గజేందర్, సుమన్, మల్లేశ్, శేఖర్‌రెడ్డి, పలు మండలాల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కేసీఆర్ సినిమాకు మంచి ఆధారణ

కడెం, నవంబర్ 23: గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మించిన కేసీఆర్(కేశవ చంద్ర రమావత్) సినిమాకు చక్కటి ఆదారణ లభిస్తుందని ఆ చిత్ర నిర్మాత రాకింగ్ రాకేశ్ అన్నారు. కడెంలో బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్, రాష్ట్ర నాయకుడు బాదవత్ పూర్ణ చందర్‌నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ చిత్రాన్ని తెలంగాణ గడ్డకు, కేసీఆర్‌కు అంకితం చేస్తున్నట్లు చెప్పారు. రాకేశ్, అనన్య కృష్ణన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని జన్నారంలో జాన్సన్‌నాయక్, పూర్ణచందర్‌నాయక్‌తో కలిసి తిలకించినట్లు తెలిపారు. ఈ చిత్రానికి సహకరించిన బీఆర్ఎస్ నాయకుడు పూర్ణచందర్‌నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకలున్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర సాధ్యం

ఉట్నూర్ రూరల్, నవంబర్ 23 : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర సాధ్యమైంది బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పూర్ణచందర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. శనివారం జన్నారంలో కేశవ చంద్ర రమావత్ చిత్ర యూనిట్ సభ్యులు సందడి చేశారు. వారితో కలిసి సినిమాను తిలకించారు. అనంతరం రాకింగ్ రాజేశ్‌ను శాలువాతో సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోథ్, నవంబర్ 23 : నేరడిగొండలోని కార్యాలయంలో శనివారం బోథ్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పిప్పల్ ధరి గ్రామానికి చెందిన ఓస దీపికకు రూ.14 వేలు, హారికకు రూ.21 వేలు, దేవ్‌రావ్‌కు రూ.19,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.

నేరడిగొండ, నవంబర్ 23 : రాజురా గ్రామానికి చెందిన దయానంద్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.60వేలు మంజూరయ్యాయి. నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. అదే విధంగా పీఎం విశ్వకర్మ సర్టిఫికెట్లు పలువురు లబ్ధిదారులకు మంజూరు కావడంతో వారికి అందజేశారు. కార్యక్రమంలో పిప్పల్‌ధరి మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇచ్చోడ, నవంబర్ 23: కామగిరి గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ వారికి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బొరిగామ గ్రామానికి చెందిన గుడుగు రాజేశ్వర్ రెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

బోథ్: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

జిల్లాలో 4.02 లక్షల పత్తి కొనుగోలు

బోథ్, నవంబర్ 23 : ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో 4,02,514 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి వై గజానంద్ తెలిపారు. శనివారం బోథ్ లోని స్వప్న జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంవో మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలోని 11 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా 32 జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో 19,450 మంది రైతులకు చెందిన పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ వ్యాపారులు 6650 మంది రైతులకు చెందిన 1,16,788 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని అమ్మకానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. డీఎంవో వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్, సీపీవో ఉదయ్, జేసీపీవో శ్వేత, జిన్నింగ్ యజమాని విశ్వనంద్, సిబ్బంది ఉన్నారు.

ఆన్‌లైన్ కుటుంబ సర్వే ప్రక్రియ ప్రారంభం

బోథ్, నవంబర్ 23 : బోథ్ మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను వివరాలు నమోదు చేస్తున్నారు. బోథ్ మండలానికి సంబంధించి 38 మంది, సొనాల మండలానికి సంబంధించి 12 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో సర్వే వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు 14,296 కుటుంబాలకు చెందిన సర్వేను ఆన్‌లైన్ పొందుపర్చనున్నారు. ఆన్‌లైన్ ప్రక్రియను ఎంపీడీవో రమేశ్, ఎంపీవో జీవన్ రెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు

ఉత్తమ మార్కుల కోసం కష్టపడి చదవండి

గుడిహత్నూర్, నవంబర్ 23 : కష్టపడి చదివితే అనుకున్నా మార్కులు సాధించవచ్చని డీఐఈవో రవీందర్‌కుమార్ అన్నారు. గుడిహత్నూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. మార్చి వార్షిక పరీక్షల్లో ప్రణాళికతో కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బోథ్, నవంబర్ 23: బోథ్– కిన్వట్ అంతర్రాష్ట్ర రహదారిపై సొనాల గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. తుల మల్లయ్య (63) తన పొలం నుంచి సొనాల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మహారాష్ట్ర వైపు నుంచి వస్తున్న ప్రైవేట్ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా, వేగంగా ఢీ కొట్టడంతో పక్కన ఉన్న కాల్వ పడిపోయాడు. గమనించిన చుట్టు పక్కల వారు మొదట బోథ్ సివిల్ దవాఖానకు తీసుకెళ్లారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్ల సూచన మేరకు ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

భైంసాటౌన్, నవంబర్ 23 : వీధి కుక్కల దాడిలో 24 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన శనివారం భైంసా మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఇలేగాం గ్రామానికి చెందిన చౌల గజ్జారాం, చౌల సాయిలు అనే గొర్రెల కాపరులు తమ గొర్రె పిల్లలను ఇంటి వద్ద కొట్టంలో వదిలి గొర్రెలను మేపడానికి వెళ్లారు. వీధి కుక్కలు దాడి చేసి ఏకంగా 24 గొర్రె పిల్లలను హతమార్చాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

టైల్స్ లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా

భైంసాటౌన్, నవంబర్ 23 : మాటేగాం గ్రామ సమీపంలోని బ్రిడ్జిపై శనివారం తెల్లవారు జామున లారీ బోల్తా పడింది. రూరల్ సీఐ నైలు తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్ రాష్ట్రం మోర్వి గ్రామం నుంచి విజయవాడకు టైల్స్ లోడ్‌తో వెళ్తున్న లారీ వంతెనను ఢీ కొని బోల్తా పడింది. వంతెన మధ్యలో బోల్తా పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.నిర్మల్, భైంసా వైపే వాహనాలను సీఐ దారి మళ్లించారు. క్రేన్ సహాయంతో లారీని తొలగించారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జూనియర్ ఆర్టిస్ట్‌కు సన్మానం

కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం, నవంబర్ 23 : ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీకి చెందిన ద్యావంత్ రమేశ్,ఉమా కుమారుడు మోక్ష అద్వైత్ రెండవ తరగతి చదువుతూ ఆన్‌లైన్ నేషనల్ ఎగ్జిబిషన్ కాంపిటేషన్‌లో తన పెయింటింగ్ ద్వారా ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రంలోనే జాతీయస్థాయి జూనియర్ ఆర్టిస్ట్‌గా అవార్డు పొందాడు. శనివారం మాజీమంత్రి జోగు రామన్న కేఆర్‌కే కాలనీలోని వారి నివాసానికి చేరుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాలుడిని సత్కరించారు. బాలుడు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిద్ ఉద్దీన్, నారాయణ, సేవ్వా జగదీశ్, షేక్ సదుల్ల, సోయబ్, మున్నా, అబ్బాస్ పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

ఇంద్రవెల్లి, నవంబర్ 23: మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కంప్యూటర్లను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీల వారిగా సమగ్ర కుటుంబ కులగణ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి డాటాఎంట్రీ ఆపరేటర్ల ద్వారా కంప్యూటర్‌లో ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలు నమోదు చేశారు.

అందుబాటులో మొక్కలు

ఉట్నూర్, నవంబర్ 23 : ఐటీడీఏ ఆధ్వర్యంలో రకరకాల పూల, అలంకరణ, గిఫ్ట్, పండ్ల మొక్కలు తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయని ఉద్యానవన శాఖ అధికారి సందీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారు ఐటీడీఏ కార్యాలయం సమీపంలో ఉన్న నర్సరీని సందర్శించాలని కోరారు.

భైంసాలో 30 పోలీస్ యాక్టు

భైంసా, నవంబర్ 23 : భైంసాలో 30 పోలీసు యాక్టు అమలులో ఉందని, ఎలాంటి ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని పట్టణ సీఐ గోపీనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా ర్యాలీకి అనుమతి ఉందంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 23: నిర్మల్‌లోని నాయిడి వాడ 1 అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఆమె వెంట సీడీపీవో నాగమణి, తహసీల్దార్ రాజు, ఏసీడీపీవో నాగలక్ష్మి, సూపర్‌వైజర్ విజయగౌరి, జిల్లా పోషణ్ కోఆర్డినేటర్ నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

తలమడుగు, నవంబర్ 23 : మండలంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు స్వేరోస్ వ్యవస్థాపకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా స్వేరోస్ అధ్యక్షుడు ఆశన్న, నాయకులు ప్రసాద్, అశోక్, తరుణ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి..

ఎదులాపురం, నవంబర్ 23 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. మల్టీ డిసిప్లినరీ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి, రెండేళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగిన హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి కారణాలు, సమస్యలకు పరిష్కారాలను చూపాలన్నారు. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లతో ఫుడ్ సేఫ్టీ టీమ్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పౌర సరఫరాల శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను కూడా చేర్చాలని కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యామలా దేవి మాట్లాడుతూ.. హాస్టల్స్‌ను మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, అంగన్‌వాడీ కేంద్రాలను సంబంధిత సూపర్‌వైజర్లు, సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ రాజలింగు, అధికారి సునీత పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

నర్సాపూర్(జీ), నవంబర్ 23 : రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏమైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

భైంసా, నవంబర్ 23 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన చోట మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైందని నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో ఎన్‌డీఏ కూటమి భారీ ప్రభంజనం సృష్టించడంతో శనివారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాలక్ష్మీ, పథకం ఇస్తానని గద్దెనెక్కి ఇప్పటికి ఆడబిడ్డలకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. తెలంగాణలో ఏదో సాధించామని ఎన్నికల ప్రచారంలో తెలంగాణ మంత్రులు, ముఖ్యమంత్రి అధికార పార్టీ నాయకులు తిరిగిన వారి మాటలను నమ్మలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా, భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్ బాబు, నాయకులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలని వినతి

నిర్మల్ అర్బన్, నవంబర్ 23 : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్, సోషల్ వెల్ఫేర్లలో చదువుతున్న విద్యార్థులకు బెస్ట్ అవలెబుల్ స్కీం బకాయిలు వెంటనే విడుదల చేయాలని సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శనివారం వినతి పత్రం అందజేశారు. పట్టణ కార్యదర్శి శంభు మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలన్నారు.

జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు

ఖానాపూర్(పెంబి), నవంబర్ 23 : అంకెన గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

దివ్యాంగుల క్రీడోత్సవాలు ప్రారంభం

ఎదులాపురం, నవంబర్ 23 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను ఎంపీ నగేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో బీ సబిత, ఏసీడీపీవో మిల్క, రైల్వే నాందేడ్ సలహా మండలి సభ్యులు రఘుపతి, కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్, దివ్యాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

పూలే దంపతుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి

ఎదులాపురం, నవంబర్ 23 : మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు వాడుగురే విజయ్‌తో కలిసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, కలెక్టర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారికి పోస్ట్ ద్వారా ఉత్తరాలను పంపినట్లు తెలిపారు. పూలే దంపతుల సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు.

దివ్యాంగులకు చెక్కులు పంపిణీ

ఎదులాపురం, నవంబర్ 23 : ఉపాధి పునరావాసం పథకంలో భాగంగా వ్యాపారాలు చేసుకునేందుకు సబ్సిడీపై రుణాలు 2022–24 సంవత్సరానికి గాను ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున 15 మంది దివ్యాంగులకు చెక్కులను కలెక్టర్ రాజర్షి షా అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా, డీడబ్ల్యూవో సబిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శన

ఎదులాపురం, నవంబర్ 23: జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను శనివారం రాత్రి అదనపు కలెక్టర్ శ్యామలా దేవి సందర్శించారు. వసతి గృహాన్ని, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ లలిత కుమారి, సిబ్బంది ఉన్నారు.

బేలలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

బేల, నవంబర్ 23: బేలలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీశ్ రెడ్డి, ఏబీవీపీ నాయకులతో కలిసి శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రేసు మనోజ్ రెడ్డి, నార్లపర్ అజయ్, మహేశ్, తరుణ్ పాల్గొన్నారు.

సోమవారం యథావిధిగా ప్రజావాణి

ఎదులాపురం, నవంబర్ 23: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి రెండు వారాలుగా సమగ్ర